# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 349 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 8-12-2025 పేజీలు : 12 వెల రూ.3/






## భగవద్గీత సందేశమే మార్గనిర్దేశం

- ఉడుపి.. ఓ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం
- శ్రీకృష్ణుడి దర్శనం నా అదృష్టం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కర్ణాటకలోని ఉడుపి శ్రీకృష్ణ మఠం సందర్శన
- బృహత్ గీతోత్సవం' కార్యక్రమానికి హాజరు


2

భగవద్గీత సందేశం అందరికీ మార్గనిర్దేశం కావాలని, సమాజాన్ని బలోపేతం చేయడం ద్వారా జాతీయస్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన కర్ణాటకలోని ఉడుపి శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు.

### త్వరలోనే విశాఖలో

## ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

- సీఎం చంద్రబాబు విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే

మిగతా 2లో



## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే...

### అందులో మాత్రం మార్పేమీ లేదు: కిషన్ రెడ్డి

ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నాకాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డిహామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్

నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీతకేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

2లో..



### నిన్నటి వరకు ఒక లెక్క...

## రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

వివరాలు 2 లో..



## దేవదాయ శాఖ ఈవో చేతివాటం

### అమ్మవారి ఆభరణాలు, చీరలు తరలిస్తూ పట్టుబడిన వైనం

**కదిరి/పుట్టపర్తి, డిసెంబరు 7**

దేవదాయశాఖ ఈవో చేతివాటం ప్రదర్శించాడు. అమ్మవారి వెండి వస్తువులు, ఆభరణాలు, చీరలు కాజేసేందుకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు అప్పగించారు. మురళీకృష్ణ శ్రీసత్యసాయి జిల్లా కదిరి ప్రాంతంలోని ప్రసిద్ధ ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయం, నల్లచెరువు మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి తదితర సమూహ ఆలయాల ఈవోగా

మిగతా 2లో

## ఏడాదిలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే

రాయ్‌పూర్–విశాఖల మధ్య వడివడిగా పూర్తి: కేంద్రం

వివరాలు 2 లో..



# దేవదాయ శాఖ ఈవో చేతివాటం

మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్నారు. ఆదివారం ఆయన తన భార్యతో కలిసి ఆలయంలోని వెండి ఆభరణాలు, చీరలు ఇతర సామగ్రిని ఆటోలో తరలిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. కదిరి అప్‌గ్రేడ్ పోలీసులు అక్కడికి చేరుకుని ఈవో దంపతులను అదుపులోకి తీసుకున్నారు. ఆభరణాలు, చీరలు స్వాధీనం చేసుకున్నారు. దేవదాయ శాఖ ఉద్యోగి ప్రసాద్ ఫిర్యాదు మేరకు ఈవోపై కేసు నమోదు చేశారు. ఈఓను సస్పెండ్ చేయాలంటూ దేవదాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. దీంతో మురళీకృష్ణను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాథమిక విచారణలో ఈఓ చోరీ చేసినట్లు తేలడంతో పోలీసులు అరెస్టు చేశారు.

## ఏడాదిలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే

**న్యూఢిల్లీ, డిసెంబరు 7**

ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ.. రాయ్‌పూర్-విశాఖపట్నం మధ్య నిర్మిస్తున్న ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ఏడాదిలో అందుబాటులోకి రానుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఆదివారం వెల్లడించింది. మొత్తం రూ.16,482 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నారు. దీన్ని ప్రస్తుత 26వ నంబరు జాతీయ రహదారితో అనుసంధానం చేయడం ద్వారా మొత్తం ప్రయాణ దూరాన్ని 597కి.మీ. నుంచి 465 కి.మీ.కు తగ్గించనుంది. ఈ కారిడార్ నిర్మాణం ద్వారా 132కి.మీ. దూరం... దాదాపు ఏడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుందని కేంద్రం వివరించింది.

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

మొదటిపేజీ తరువాయి

దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది.ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం'' అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు: కిషన్ రెడ్డి

**హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్**
**నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత**
**కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందరరేగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు.నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భగవద్గీత సందేశమే మార్గనిర్దేశం

**బెంగళూరు, డిసెంబరు 7**

భగవద్గీత సందేశం అందరికీ మార్గనిర్దేశం కావాలని, సమాజాన్ని బలోపేతం చేయడం ద్వారా జాతీయస్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన కర్ణాటకలోని ఉడుపి శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. విజయవాడ నుంచి మంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కల్యాణ్.. అక్కడి నుంచి రోడ్డుమార్గాన ఉడుపికి చేరుకున్నారు. శ్రీకృష్ణమఠం ప్రాంగణంలోకి చేరుకోగానే పవన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీకృష్ణుడిని దర్శించుకొన్న తర్వాత మఠంలోకి వెళ్లారు. అక్కడ పర్యాయ పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్రతీర్థ స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఉడుపి అష్టమఠాలకు చెందిన ఇతర స్వామీజీల ఆశీస్సులు కూడా తీసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమంలో సుగుణేంద్రతీర్థ స్వామీజీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పవిత్ర భూమి ఉడుపిని దేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా అభివర్ణించారు. శ్రీకృష్ణుడు కొలువై ఉండే ఈ నేలపై అడుగు పెట్టడం తన అదృష్టమన్నారు. కోటి భగవద్గీత లేఖన యజ్ఞం నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. 'జై శ్రీకృష్ణ, జై హనుమాన్, జైహింద్' అంటూ పవన్ తన సందేశాన్ని ముగించారు. వేదికపై పవన్ కల్యాణ్‌కు సుగుణేంద్రతీర్థ స్వామీజీ మైసూరు తలపాగాతో సత్కరించి.. శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని, మజ్జిగ కవ్వాన్ని బహూకరించారు.

ఇదే విషయాలను ఆయన సోషల్ మీడియాలోనూ పంచుకున్నారు. కాగా, పవన్ కల్యాణ్ నవంబరులోనే ఉడుపి మఠాన్ని సందర్శిస్తారని ప్రచారం జరిగింది. అయితే అది పలు కారణాలతో వాయిదా పడింది. ఆదివారం మఠానికి వచ్చిన పవన్‌ను చూసేందుకు స్థానికులతో పాటు భక్తులు పెద్దఎత్తున వచ్చారు. నవంబరు 28న లక్ష కంఠ గీతాపారాయణం ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనగా.. ముగింపు కార్యక్రమంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యారు.

# నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క: సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం**
**హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం**
**యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి**
**తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ**
**గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య**

సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు.

"జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు.

సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు.

ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు.

కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు.

"గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, చ%వశ్రీఖఅస్త్రుఖఆఖ=అంఆఅస్త్ర% ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... 'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

# గోవాలోని నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం..25 మంది మృతి

**బిర్చ్ నైట్‌క్లబ్ లో అర్ధరాత్రి అగ్నికీలలు**
**బాణసంచా పేలుడుతో క్షణాల్లో వ్యాపించిన మంటలు**
**ఇరుకుదారిలో బయటకు వెళ్లలేకపోయిన బాధితులు**
**బేస్‌మెంట్‌లో చిక్కుకుని ఊపిరాడక పలువురి మృతి**
**మృతుల్లో నలుగురు పర్యాటకులు, 14 మంది సిబ్బంది**
**7 మృతదేహాల్ని గుర్తించాల్సి ఉందన్న గోవా పోలీసులు**
**క్లబ్ యజమానులు, మేనేజర్‌పై క్రిమినల్ కేసు నమోదు**
**మృతుల కుటుంబాలకు గోవా సర్కారు రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా**

**పనాజీ, డిసెంబరు 7:** గోవాలోని ఓ నైట్‌క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది మరణించారు. ఆరుగురు గాయపడ్డారు. ఉత్తర గోవాలోని అర్పోరా-నగావ్ గ్రామంలో అర్పోరా నది ఒడ్డున ఉన్న బిర్చ్ బై రోమియో లేన్ అనే నైట్‌క్లబ్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించి క్షణాల్లోనే మంటలు వ్యాపించాయి. దీంతో మంటల్లో చిక్కుకుని కొందరు, దట్టమైన పొగకు ఊపిరాడక మరికొందరు మరణించారు. మృతుల్లో నలుగురు పర్యాటకులు, 14 మంది క్లబ్ సిబ్బందిని గుర్తించారు. మరో 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. క్లబ్‌లో బాణసంచా పేలడంతో ఈ ప్రమాదం జరిగిందని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. నిబంధనలు అతిక్రమించి, ఏమాత్రం భద్రతా చర్యలు తీసుకోకుండా క్లబ్‌ను నిర్వహించటమే ప్రమాదానికి కారణమని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో క్లబ్ మేనేజర్, ఈవెంట్ ఆర్గనైజర్లతోపాటు ఇద్దరు యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చారన్న ఆరోపణలతో అర్పోరా-నగావ్ గ్రామ సర్పంచ్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై రాష్ట్రపతి దౌపది ముర్ము, ప్రధాని మోదీ, గోవా సీఎం ప్రమోద్ తదితరులు సంతాపం తెలిపారు.



# హెల్మెట్ లేకుంటే జరిమానా

## - నగరంలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్
## -కిడ్స్ వరల్డ్ వద్ద తనిఖీలు చేపట్టిన ట్రాఫిక్ సీఐ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ఆదివారం నగరంలోని కిడ్స్ వరల్డ్ కూడలి వద్ద ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి చలానాలు (జరిమానాలు) విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను వాహనదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తమ భద్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.

# అభివృద్ధి కోసం వస్తున్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాధిక శ్రీనివాస్





**భూపాలపల్లి డిసెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం గ్రామం మరింత ముందుకు చాగాలంటే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని కటుకూరి రాధిక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువతకు అవకాశాలు మహిళలకు భద్రత రైతులకు సాయం వృద్ధులకు ఆదరణ ప్రతి వర్గానికి చేయూత అందించే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి వారి ఏకైక ఎజెండాతో అభ్యర్థిగా బరిలో నిలిచానాని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో ప్రతి ఇంటికి చేరేలా చూస్తామని వెల్లడించారు. పంచాయతీ నిధుల పారదర్శక వినియోగం నీరు సుబ్రమణ్య గ్రామం యువతకు క్రీడ వేదికలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళల కోసం ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించేలా అనేక అంశాలపై కేంద్రీకరించి పనిచేస్తానని తెలిపారు. గణపురం అభివృద్ధి కోసం వస్తున్న ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ఫోర్‌ప్లే సమయంలో మీరు ఎప్పుడూ విస్మరించకూడని 7 శరీర భాగాలు

**మంత్రాలయం డిసెంబరు07 (పల్లె వెలుగు) (థ్రెడ్ 1) :**మెడ శరీరం యొక్క అత్యంత దుర్బలమైన ప్రాంతం. దానిపై ముద్దు పెట్టుకోవడం వల్ల మీరు మోకాళ్ల వద్ద బలహీనంగా ఉంటారు. మెడ వెనుక మరియు భుజాలు కూడా అదనపు సున్నితంగా ఉంటాయి. ఆప్రాంతం లో తేలికపాటి ప్రేమ కాటు మీ భాగస్వామి వెన్నెముకలో వణుకు పుట్టించవచ్చు. 2).రొమ్ము ఫోర్‌ప్లే సమయంలో చనుమొన ఆట చాలా సాధారణం కానీ చనుమొనల కంటే రొమ్ములో చాలా ఎక్కువ ఉంటుంది. 3)లోపలి తొడలు వెనుక భాగాల ప్రాంతానికి దగ్గరగా ఉన్నందున అవి చాలా సున్నితంగా ఉంటాయి. వేలును తాకడం వల్ల ఆమె తడిసి పోతుంది. 4)కడుపు ముఖ్యంగా బొడ్డు బటన్ ప్రాంతం. ఆ ప్రాంతాన్ని ముద్దు పెట్టుకోవడం మరియు నొక్కడంవల్ల ఆమె శరీరం వణుకు తుంది. దిగువ కడుపును మసాజ్ చేయడం కూడా పరోక్షంగా జి-స్పాట్‌ను ప్రేరేపిస్తుంది. 5)చెవులు చెవులలో పెద్ద సంఖ్యలో నరాల చివరలు ఉంటాయి. ఇది చాలా సున్నితమైన ప్రదేశం. చెవులను తాకడం, నాకడం లేదా మెల్లగా చెవుల్లోకి ఊదడం కూడా ఒక పెద్ద ఉత్సాహంగా ఉంటుంది. ఇది భావప్రాప్తికి కూడా దారితీస్తుంది. 6)నడుము కింది భాగం మరియు పిరుదులు కలిసే స్థలం చాలా మధురమైన ప్రదేశం. ఇది కటికి అనుసంధానించబడి ఉంటుంది కాబట్టి ఈప్రదేశాన్ని తాకడం, ముద్దు పెట్టుకోవడం మరియు నాకడం వల్ల శరీరంలో బాణసంచా పేలుతుంది.

# ప్రజల ఆశయాలు తెలుసుకునేందుకే 'వాక్ విత్ పీపుల్'

## -యువతతో కలిసి ఉత్సాహంగా క్రికెట్, వాలీబాల్ ఆడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి
## -సిల్వర్ జూబ్లీ మైదానంలో సందడిగా సాగిన కార్యక్రమం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజలతో మమేకమై వారి ఆశయాలు, అభీష్టాలను తెలుసుకుని మరింత మెరుగైన సేవలందించేందుకే "వాక్ విత్ పీపుల్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని కల్లూరు అర్బన్ పరిధిలో గల బి.క్యాంప్ సిల్వర్ జూబ్లీ మైదానంలో ఆదివారం "వాక్ విత్ పీపుల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మైదానంలో వాకింగ్ కు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, అక్కడి యువతతో కలిసి ఉత్సాహంగా గడిపారు. యువకులతో కలిసి ఆయన కాసేపు క్రికెట్, టెన్నిస్ మరియు వాలీబాల్ ఆడి క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ.. ప్రజాసేవలో నిబద్ధత ఎంత ముఖ్యమో, శారీరక దృఢత్వానికి క్రీడలు అంతే ముఖ్యమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా



ప్రజలతో మరింత అనుబంధం పెరుగుతుందని, వారి సమస్యలను, ఆకాంక్షలను దగ్గరుండి తెలుసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. తద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవ చేయగలుగుతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, యువకులు, క్రీడాకారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఓంకారంలో సివిల్ జడ్జి పూజలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 7:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్ తంగమణి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సివిల్ జడ్జి తంగమణి స్వామివారికి పంచామృతాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములను న్యాయమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చక్రపాణి శర్మ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు 110 వాహనాలు

## గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో 110 వాహనాలలో తరలివస్తున్న పార్టీ శ్రేణులు
## భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 7**

ఆలూరు అసెంబ్లీ నుంచి అటల్ బిహారీ వాజపేయి సుపరిపాలన యాత్ర కు గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో 110 నూట పది వెహికల్స్ రాక.అటల్ మోదీ సుపరిపాలన యాత్ర కర్నూలు జిల్లాలో పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు అసెంబ్లీల సన్నాహక పర్యటనలో భాగంగా ఈరోజు ఆలూరు అసెంబ్లీలో గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పాల్గొన్నారు. అటల్ జి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఇంచార్జీలు గుమ్మనూరు కమలమ్మ, తిమ్మప్ప, జిల్లా పాదాదికారులు , జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని, 110 వాహనాలలో భారీ ఎత్తున్న పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తామని తెలియచేశారు.

# చౌడేశ్వరి అమ్మవారి చీరలు వేలం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 7 :** బండి ఆత్మకూరు లోని శ్రీ చౌడేశ్వరి ఆలయానికి సంబంధించి అమ్మవారి చీరలను ఆదివారం వేలం వేశారు. రెండు సంవత్సరాల కాలం నుండి భక్తులు పండుగలకు పబ్బాలకు చౌ డే శ్వరి అమ్మవారికి చీరలను సమర్పించారు. ఈ చీరలను ఆలయ పూజారి వెం కట చౌడయ్య అమ్మవారి ఆలయంలో వేలం వేశారు. 18 వేల 400 రూపాయ లకు చీరలను గ్రామ మహిళలు భక్తులు కొనుగోలు చేశారు. మిగిలిన చీర ల ను సోమవారం నాడు కూడా వేలం వేస్తామని ఆలయ పూజారి చౌడయ్య తెలిపారు.



# ఆదరణ పథకం కింద చేతి వృత్తి దారులందరికీ తక్షణమే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

## చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు డిమాండ్.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన సూపర్ సిక్స్ వాగ్దానాల కింద చేతివృత్తిదారులను, పేదలను ఆదుకుంటానని ఊరించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నేటి వరకు చేతి వృత్తి దారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం చేసిన వాగ్దానాలు విస్మరించడమేనని చేతి వృత్తి దారుల సమాఖ్య ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు ప్రభుత్వాన్ని విమర్శించారు.07- 12 -2025న చేతి వృత్తి దారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి సమావేశం నంద్యాల నిశాంత్ భవన్ లో సమాఖ్య జిల్లా నాయకులు ఎం. బాల నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలకు అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన లేదని విమర్శించారు. ఆదరణ పథకం కింద సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి నేటికీ చేతి వృత్తి దారులకు సబ్సిడీ మంజూరు చేయకపోగా ఆదరణ -3 పథకం కింద చేతి వృత్తి దారులకు పెద్ద ఎత్తున రుణాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం చేతి వృత్తి దారులను, పేదలను మోసగించడమేనని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ విధంగా ఉండగా,కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాల చేతి వృత్తి దారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసే ఆదుకుంటామని చేసిన వాగ్దానం సాధారణ చేతి వృత్తి దారులకు అందుబాటులో లేకుండా పోయిందని అన్నారు.తిరిగి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల పీఎంఈజీవై పథకం కింద 35% సబ్సిడీ తో రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ దానికి సంబంధించినటువంటికార్యాచరణ కు నోచుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పేదలను చేతి వృత్తి దారులకు మొండి చేయి చూపించి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం సబ్సిడీ లు అన్ని రకాల మౌలికసౌకర్యాలు కల్పించి వారికి ఊడిగం చేస్తున్నారు. దేశ సంపదను సృష్టించడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న చేతి వృత్తి దారులకు ఆ సంపద పంపిణీలో చోటు లేకుండా దేశ సంపద ను, వనరరులను కార్పొరేట్ కంపెనీ లు దోచుకునేందుకు సహకరించడం అత్యంత దారుణం అని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎంతో వృత్తి నైపుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తిదారులందరూ కేంద్ర, రాష్ట్ర పాలకులు చేతి వృత్తిదారుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం,వివక్షతపై పోరాటాల చేతి వృత్తిదారులందరూ ఐక్యంగా పోరాటాల ద్వారానే ప్రభుత్వాల మెడలు వంచి సాధించుకోగలమని పిలుపునిచ్చారు. వృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం. రామ్మోహన్ గత సమావేశం నుండి జిల్లాలో నిర్వహించిన కార్యకలాపాలపై సమీక్షించి జిల్లాలో చేతి వృత్తి దారుల సమస్యలపై తక్షణమే స్పందించడం ద్వారా సమస్యల సాధనలో సమాఖ్య భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో చర్చించినంతరం జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సబ్సిడీ రుణాలు చేతి వృత్తి దారుల కు తక్షణమే అమలు చేయాలని, జిల్లాలో గొర్రెల, మేకల పెంపకం దారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెటర్నరి అధికారులు గొర్రెల, మేకల కు వర్షాల వల్ల వస్తున్న జబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వ్యాక్సిన్ లను, నట్టల మందులను సకాలంలో గొర్రెల మేకలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో ఇప్పటికైనా పశుసంవర్ధ అధికారులు సన్న జీవాలైన గొర్రెల, మేకల సంరక్షణ కోసం తక్షణమే స్పందించాలనిజిల్లా సమావేశం డిమాండ్ చేసింది. సమావేశం లో సమాఖ్య నిర్మాణ మార్పులలో భాగంగా సమాఖ్య నంద్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం. బాల నరసింహులు (ఆళ్లగడ్డ, వాయిద్య కళాకారులు) కార్యనిర్వాహక అధ్యక్షులుగా కేతం వెంకట శివుడు ( ఆత్మకూరు,గొర్రెల, మేకల పెంపందారుల సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం రామ్మోహన్( నాయి బ్రాహ్మణ సంఘం) ఉపాధ్యక్షులుగా కె. రంగస్వామి( టైలర్ ల సంఘం, డోన్) ఎం. శివ నాగయ్య( మేదరసంఘం, బనగానపల్లి)సహాయ కార్యదర్శులుగా బాలు (పూసల సంఘం, బేతంచర్ల) హరి( స్వర్ణకారుల సంఘం డోన్) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఈ నెల 8న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు "meekosam.ap.gov.in" లో నమోదు చేసుకోవచ్చు**
**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



ఈ నెల 8న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో %ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలి

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**
**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**
**రెండో పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి**



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 7**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు,నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదోని రెండవ పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# కోటగుళ్లలో సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాజు ప్రత్యేక పూజలు



**భూపాలపల్లి డిసెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి :**

గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎ.నాగరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించండి

**- ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్న ఎమ్మెల్యే జీఎస్ఆర్**

**భూపాలపల్లి డిసెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి**




గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, రెండు మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రజల రక్షణ వారి భద్రత ప్రధాన లక్ష్యంగా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**



నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నంద్యాల పరిధిలోని ఎంఎస్ నగర్ వెంకటాచలం కాలనీలలో మరియు ఆత్మకూరు సబ్ డివిజన్ లోని బ్రాహ్మణకోట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోళ్లబవాపురం గ్రామం మరియు పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టకందల గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిల్ లను,14 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు సి సి కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

# వైభవంగా భవాని పూజ



**నంద్యాల . డిసెంబర్ 07 . (పల్లె వెలుగు ):**

నంద్యాల పట్టణంలోని శ్రీ భద్రావతి భావన రుషి ఆలయం లో చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో గురు భవాని పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు భవాని మధు నిర్వాహణలో భవాని భక్తులు పాల్గొని శ్రీ దుర్గాభవాని మాతకు పూజలు నిర్వహించారు అమ్మవారి భజనలతో ఆలయం ఆధ్యాత్మికత శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, డాక్టర్ సహదేవుడు, టిడిపి నాయకుడు న్యాయవాది తులసి రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు శ్రీదేవి, మేడ మురళీధర్, జిల్లెల్ల శ్రీరాములు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపల్లి వాసు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా గత ఆరు సంవత్సరాల నుంచి భవాని దీక్షాపరులను ప్రోత్సహించడంలో భాగంగా ఆదివారం ఆలయంలో భవాని దీక్ష పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు, భక్తులు ప్రోత్సాహంతో నిర్వహించినట్లు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఏ విధంగా ఆచరించాలో తెలియజేశారు. మన ఐక్యతే మన బలమని, ప్రతి ఒక్కరూ దీక్షలు నియమని నిష్ఠలతో చేస్తూ అమ్మ ఆశీర్వాద బలముతో హిందువులంతా సంఘటితంగా ఉండాలని తెలిపారు.

# అటవీ శాఖ గిరిజన ఉద్యోగికి అరుదైన గౌరవం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



అటవీశాఖ గిరిజన ఉద్యోగికి అరుదైన గౌరవం దక్కిందని, పిసిసిఎఫ్, ఎఫ్డి చేతుల మీదుగా ప్రొటెక్షన్ వాచర్ జనార్ధన్ నాయక్ అవార్డు గిరిజన ఉద్యోగి ఆణిముత్యం ప్రొటెక్షన్ వాచర్ జనార్దన్ నాయక్ అవార్డు అందుకున్నారు.ఐదు వేల రూపాయలు చెక్కును ఫారెస్ట్ అధికారులు అందజేశారు.ఎంతోకాలంగా అడవిని రక్షిస్తూ ఎంతో నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచర్ జనార్దన్ నాయక్ కి యావత్ గిరిజన జాతి సంతోషపడుతుంది.మన జాతి తరపున అవార్డు అందుకోవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు.

## శ్రీ భువనేశ్వరి అమ్మవారికి వెన్నతో అభిషేకం

**మహానంది, పల్లె వెలుగు**



నంద్యాల మండల పరిధిలోని బాబా నగర్ గ్రామంలో వెలసిన శ్రీ విశ్వనాథ సమేత భువనేశ్వరి స్వామి వార్లకు విశేష పూజలను నిర్వహించారు. సంకటహర చతుర్దశిని పురస్కరించుకొని భువనేశ్వరి అమ్మవారికి అర్చకులు మహేష్ శర్మ దాదాపు మూడు కిలోల వెన్నతో అమ్మవారికి విశేష అభిషేకాన్ని నిర్వహించారు. వెన్నతో అమ్మవారిని అలంకరించి సహస్రనామార్చన పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. నెల్లూరు గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారికి ఈ నవనీత అలంకారాన్ని నిర్వహించారన్నారు. వారు కోరుకున్న కోరికను అమ్మవారు ప్రసాదించడంతో మొక్కు చెల్లించుకోవడంలో భాగంగా ఈ వెన్నతో అభిషేకాన్ని నిర్వహించారని తెలిపారు.

# విద్యుత్ బిల్లు ప్రతులు దగ్ధం -రైతు సంఘాల నాయకులు



**నంద్యాల. డిసెంబర్ 07 . (పల్లె వెలుగు ):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025ను ఆమోదించేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. ఈ రెండు బిల్లులు వ్యవసాయ రంగం మీద తీవ్రమైన ప్రతికూల ప్రభావం వేస్తాయి. రైతు వ్యతిరేకమైన ఈ రెండు బిల్లుల ప్రతులను దేశావ్యాపితంగా అన్ని గ్రామాలలో దగ్ధం చేయవలసిందిగా అఖిల భారత కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన పిలుపు మేరకునంద్యాల జిల్లా కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ఈ రెండు బిల్లులకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వం పట్ల తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. రాజశేఖర్, టి .రామచంద్రుడు, ఏ ఐ కే ఎస్ జిల్లా కార్యదర్శి సోమన్న, రైతు కూలీ సంఘం నాయకులు చౌడప్ప లు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తనబిల్లు 2025 పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ విత్తన కంపెనీలకు అనుకూలంగాను, రైతులకు, రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగాను ప్రతిపాదించబడింది. ఈ బిల్లు చట్టం రూపంలోకి వస్తే భారత వ్యవసాయానికి కీలకమైన విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల పెత్తనం పెరుగుతుంది. నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాలకు రైతులు నష్టపోతే ఎలాంటి బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదు. ఆ రకంగా రైతుల ప్రయోజనం కంటే విత్తన కంపెనీల ప్రయోజనం కొరకే ఈ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కావున రైతులందరూ కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకించాలని పార్లమెంటులో ఆమోదం పొందకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. అలాగే రైతులతోపాటు దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజలందరిపై భారాలు పడేవిధంగా తీసుకువస్తున్న 2025 విద్యుత్ బిల్లును కూడా వ్యతిరేకించాలని నీ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, వి సుబ్బారాయుడు టి వెంకటేశ్వరరావు, బి రామేశ్వరరావు, సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు ఏ .సురేష్, పి రామ్మోహన్, వీరన్న తోపాటువివిధ మండలాల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తిని వీడాలి..సత్ప్రవర్తనతో మెలగాలి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆయా స్టేషన్ల పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాత పద్ధతులను మార్చుకొని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. సమాజంలో అందరిలాగే సత్ప్రవర్తనతో జీవించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## రేపు నగరపాలకలో పిజిఆర్‌యస్

### - నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా %ఛ్ట్రిజూం://వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీఒ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# హాలహర్విలో అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం





## సమాజం బాగుండాలని తాపత్రయపడేది సద్గురు స్వాములవారు మాత్రమే వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 7

ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలోని జంగమ హొసల్లి గ్రామంలో ఘనంగా 7వ లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమద్ శ్రీశైల1008 జగద్గురు చన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య స్వాముల వారు పాల్గొనడం జరిగింది.ముందుగా స్వామివారికి ఘన స్వాగతం పలుకుతూ పల్లకి సేవలో ఊరేగింపుగా వేలాది మంది భక్తుల సమక్షంలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు, అనంతరం 2300 మంది ముత్తైదువులకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు,7వ లక్ష దీపోత్సవం కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్, స్వామి వారి పల్లకి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి వేద ఆశీర్వాదం తీసుకొని అనంతరం ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం మన కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తామని, కానీ సమాజం బాగుండాలని కోరుకునే ఏకైక వ్యక్తులు శ్రీ శ్రీ సద్గురు స్వాముల వారు మాత్రమేనని నిరంతరం ప్రజలు బాగుండాలని రైతులు బాగుండాలని, ప్రతి ఒక్కరు అభివృద్ధి బాటలో ప్రయాణించాలని వారు పిల్ల పాపలు బాగుండాలని, లోక కల్యాణం కోసం నిరంతరం తాపత్రయపడేది కేవలం శ్రీ శ్రీ శ్రీ సద్గురు ఆ స్వాముల వారికే సాధ్యమని తెలిపారు, వేలాదిమంది భక్తుల సమక్షంలో హిందుత్వం గురించి పలు సందేశాలను ఆమె తెలియజేశారు.

## "నంద్యాలలో కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎన్ ఎం డి ఫిరోజ్"



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

నంద్యాల పట్టణంలోని హారుణ్ ఫంక్షన్ హాల్ నందు బ్రదర్ సతీష్ కల్వరి టెంపుల్ , శాంతిరాం జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై తన చేతులా మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ పేద ప్రజలు కోసం వివిధ రకాల టెస్టులను చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించడానికి ఎఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కల్వరి టెంపుల్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందని అతి త్వరలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు. నంద్యాలలో క్రైస్తవ సమాజానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సంస్థ నిర్వాహకులు కోరడంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేని, బుగ్గా రాముడు, మల్లెల భాస్కర్,అబ్దుల్ గఫార్, గోవిందా నాయుడు కల్వరి టెంపుల్ పాస్టర్లు నంద్యాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

### నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్


నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## అధ్వానంగా మారిన మరుగుదొడ్లు..

### అత్యవసరమైతే...అవస్థలే... రోగాలు ప్రభలుతాయని ఆందోళన.. నిద్రావస్థలో మండల అధికారులు..







మహానంది, పల్లె వెలుగు

ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. సర్కారు బడుల్లో సమస్యలు మాత్రం తీరడం లేదు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇటు అధికారులు.. అటు ప్రజాప్రతినిధులు హామీలు గుప్పిస్తున్న అరకొర వసతుల మధ్యనే విద్యార్థుల చదువు సాగించాల్సి వస్తుంది. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ మరుగుదొడ్లు అద్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపారు. మరుగుదొడ్లు సరైన శుభ్రత లేకపోవడం, నిర్వహణ లోపించడంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వాపోతున్నారు. సరైన నిర్వహణ కళ్లెదుటే సమస్యలు కనిపిస్తున్నా.. మండలంలోని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం అని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.మరుగుదొడ్లు ఎవరు శుభ్రపరచకపోవడంతో బాత్‌రూంకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ మోడల్ స్కూల్ కు గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ, రాష్ట్ర అవార్డులు, విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపులు, అవార్డులు వస్తున్న అధికారులకు ఈ స్కూల్ పై చిన్న చూపు ఎందుకో అని మండల ప్రజలు విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సమస్యలు తీరక పున ప్రారంభం నాటికి విద్యార్థులకు అవే స్వాగతం పలుకుతున్నాయి. మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా లేక దుర్గంధం వస్తుందని దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు.విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. అత్యవసరమైతే ఎటు వెళ్ళాలో తెలియని దుస్థితి నెలకొంది. ఉపాధ్యాయులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలలో కేటాయించే పది నిమిషాల విశ్రాంతి సమయంలో వందల మంది విద్యార్థులు ఒకటి, రెండు మరుగుదొడ్లను ఉపయోగించడం ఎలా సాధ్యమవుతుందన్న విషయాన్ని పట్టించుకునే నాధుడు లేడు.పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సరఫరా, తలుపులు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు వర?నాతీతం. నిత్యం పాఠశాలలను పర్యవేక్షించి.. సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు అసలు సమస్యను గుర్తించకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని మండలంలోని ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యుత్ బిల్లు ప్రతులు దగ్ధం -రైతు సంఘాల నాయకులు



**నంద్యాల. డిసెంబర్ 07 . (పల్లె వెలుగు ):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025ను ఆమోదించేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. ఈ రెండు బిల్లులు వ్యవసాయ రంగం మీద తీవ్రమైన ప్రతికూల ప్రభావం వేస్తాయి. రైతు వ్యతిరేకమైన ఈ రెండు బిల్లుల ప్రతులను దేశావ్యాపితంగా అన్ని గ్రామాలలో దగ్ధం చేయవలసిందిగా అఖిల భారత కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన పిలుపు మేరకునంద్యాల జిల్లా కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ఈ రెండు బిల్లులకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వం పట్ల తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. రాజశేఖర్, టి .రామచంద్రుడు, ఏ ఐ కే ఎస్ జిల్లా కార్యదర్శి సోమన్న, రైతు కూలీ సంఘం నాయకులు చౌడప్ప లు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తనబిల్లు 2025 పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ విత్తన కంపెనీలకు అనుకూలంగాను, రైతులకు, రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగాను ప్రతిపాదించబడింది. ఈ బిల్లు చట్టం రూపంలోకి వస్తే భారత వ్యవసాయానికి కీలకమైన విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల పెత్తనం పెరుగుతుంది. నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాలకు రైతులు నష్టపోతే ఎలాంటి బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదు. ఆ రకంగా రైతుల ప్రయోజనం కంటే విత్తన కంపెనీల ప్రయోజనం కొరకే ఈ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కావున రైతులందరూ కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకించాలని పార్లమెంటులో ఆమోదం పొందకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. అలాగే రైతులతోపాటు దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజలందరిపై భారాలు పడేవిధంగా తీసుకువస్తున్న 2025 విద్యుత్ బిల్లును కూడా వ్యతిరేకించాలని నీ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, వి సుబ్బారాయుడు టి వెంకటేశ్వరరావు, బి రామేశ్వరరావు, సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు ఏ .సురేష్, పి రామ్మోహన్, వీరన్న తోపాటువివిధ మండలాల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తిని వీడాలి..సత్ప్రవర్తనతో మెలగాలి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆయా స్టేషన్ల పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాత పద్ధతులను మార్చుకొని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. సమాజంలో అందరిలాగే సత్ప్రవర్తనతో జీవించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## రేపు నగరపాలకలో పిజిఆర్‌యస్

### - నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా %ట్ట్రజూం://వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## హాలహర్విలో అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం





### సమాజం బాగుండాలని తాపత్రయపడేది సద్గురు స్వాములవారు మాత్రమే వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 7**

ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలోని జంగమ హొసల్లి గ్రామంలో ఘనంగా 7వ లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమద్ శ్రీశైల1008 జగద్గురు చన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య స్వాముల వారు పాల్గొనడం జరిగింది.ముందుగా స్వామివారికి ఘన స్వాగతం పలుకుతూ పల్లకి సేవలో ఊరేగింపుగా వేలాది మంది భక్తుల సమక్షంలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు, అనంతరం 2300 మంది ముత్తైదువులకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు,7వ లక్ష దీపోత్సవం కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్, స్వామి వారి పల్లకి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి వేద ఆశీర్వాదం తీసుకొని అనంతరం ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం మన కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తామని, కానీ సమాజం బాగుండాలని కోరుకునే ఏకైక వ్యక్తులు శ్రీ శ్రీ సద్గురు స్వాముల వారు మాత్రమేనని నిరంతరం ప్రజలు బాగుండాలని రైతులు బాగుండాలని, ప్రతి ఒక్కరు అభివృద్ధి బాటలో ప్రయాణించాలని వారు పిల్ల పాపలు బాగుండాలని, లోక కల్యాణం కోసం నిరంతరం తాపత్రయపడేది కేవలం శ్రీ శ్రీ శ్రీ సద్గురు ఆ స్వాముల వారికే సాధ్యమని తెలిపారు, వేలాదిమంది భక్తుల సమక్షంలో హిందుత్వం గురించి పలు సందేశాలను ఆమె తెలియజేశారు.

## "నంద్యాలలో కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎన్ ఎం డి ఫిరోజ్"



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల పట్టణంలోని హారుణ్ ఫంక్షన్ హాల్ నందు బ్రదర్ సతీష్ కల్వరి టెంపుల్ , శాంతిరాం జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫిరోజ్ హాజరై తన చేతులా మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ పేద ప్రజలు కోసం వివిధ రకాల టెస్టులను చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించడానికి ఎఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కల్వరి టెంపుల్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందని అతి త్వరలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు. నంద్యాలలో క్రైస్తవ సమాజానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సంస్థ నిర్వాహకులు కోరడంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేని, బుగ్గా రాముడు, మల్లెల భాస్కర్,అబ్దుల్ గఫార్, గోవిందా నాయుడు కల్వరి టెంపుల్ పాస్టర్లు నంద్యాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

### నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**


నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## అధ్వానంగా మారిన మరుగుదొడ్లు..

### అత్యవసరమైతే...అవస్థలే...
### రోగాలు ప్రభలుతాయని ఆందోళన..
### నిద్రావస్థలో మండల అధికారులు..









**మహానంది, పల్లె వెలుగు**

ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. సర్కారు బడుల్లో సమస్యలు మాత్రం తీరడం లేదు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇటు అధికారులు.. అటు ప్రజాప్రతినిధులు హామీలు గుప్పిస్తున్న అరకొర వసతుల మధ్యనే విద్యార్థుల చదువు సాగించాల్సి వస్తుంది. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ మరుగుదొడ్లు అద్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపారు. మరుగుదొడ్లు సరైన శుభ్రత లేకపోవడం, నిర్వహణ లోపించడంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వాపోతున్నారు. సరైన నిర్వహణ కళ్లెదుటే సమస్యలు కనిపిస్తున్నా.. మండలంలోని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం అని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.మరుగుదొడ్లు ఎవరు శుభ్రపరచకపోవడంతో బాత్‌రూంకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ మోడల్ స్కూల్ కు గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ, రాష్ట్ర అవార్డులు, విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపులు, అవార్డులు వస్తున్న అధికారులకు ఈ స్కూల్ పై చిన్న చూపు ఎందుకో అని మండల ప్రజలు విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సమస్యలు తీరక పున ప్రారంభం నాటికి విద్యార్థులకు అవే స్వాగతం పలుకుతున్నాయి. మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా లేక దుర్గంధం వస్తుందని దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు.విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. అత్యవసరమైతే ఎటు వెళ్ళాలో తెలియని దుస్థితి నెలకొంది. ఉపాధ్యాయులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలలో కేటాయించే పది నిమిషాల విశ్రాంతి సమయంలో వందల మంది విద్యార్థులు ఒకటి, రెండు మరుగుదొడ్లను ఉపయోగించడం ఎలా సాధ్యమవుతుందన్న విషయాన్ని పట్టించుకునే నాధుడు లేడు.పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సరఫరా, తలుపులు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు వర?నాతీతం. నిత్యం పాఠశాలలను పర్యవేక్షించి.. సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు అసలు సమస్యను గుర్తించకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని మండలంలోని ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.





# శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తులు రద్దీ

**వరుసగా సెలవులు రావడంతో స్వామి అమ్మవార్ల కు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా వచ్చిన భక్తులు**

**ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర,దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు**

**శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది**

**భక్తుల రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాలలో ఆర్జిత అభిషేకాలు,కుంకుమార్చనలు నిలుపుదల చేసిన అధికారులు**

పల్లె వెలుగు శ్రీశైలం...

నంద్యాల జిల్లా అష్టాదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం కి భక్తులు పోటెత్తారు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి వరుసగా సెలవులు రావడంతో స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా తరలి వచ్చిన భక్తులు క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల






దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది మరోపక్క భక్తులు రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారలో ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన నిలుపుదల చేసిన అధికారులు,సామాన్య భక్తులకు ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర, దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు, అధికారులు,భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు....



# సొసైటీలో సేవలు చేయడం రోటరీ క్లబ్ అమోఘం

## డీఎస్పీకే ప్రమోద్






ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 7 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అమోఘమని ఆళ్లగడ్డ డి.ఎస్.పి కె ప్రమోద్ అన్నారు ఆదివారం నాడు పట్టణంలోని 45 మందిబాల సదన్ విద్యార్థులకు 20వేల రూపాయలు విలువచేసే స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చలికాలం వచ్చిందని వారు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సభ్యులు దాతలు బాలసదన్ విద్యార్థులకు చలికి తట్టుకునే విధంగా స్వెటర్లు అందజేయడం ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులందరికీ నా వ్యక్తిగత మరియు పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. రోటరీ క్లబ్ ప్రత్యేకత ఏమిటంటే చిన్నతనం నుండి చూస్తున్నాను సమాజంలో ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తారన్నారు. చిన్నపిల్లలకు వృద్ధులకు వాళ్లకు తగినంత చేయగలిగినంత సహాయం చేయడానికి రోటరీ క్లబ్ ముందుంటుందని అన్నారు సమాజంలో వారి సేవలు అమోఘం సొసైటీలో సేవలు చేయడం వారికి వారే సాటిని ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు. ఆళ్లగడ్డ బాలసాధనకు పోలీస్ శాఖ తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా సహాయం అందిస్తామన్నారు. అంతకుముందు రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ మాట్లాడుతూ రోటి క్లబ్ సేవలు గురించి తెలుపుతూ గత మూడు నెలల నుండి క్లబ్బు తరపున 1,50, వేల రూపాయలు సేవా కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. అలాగే దీపావళి సందర్భంగా ఆళ్లగడ్డ డి.ఎస్.పి కె ప్రమోద్ బాల సదన్ సందర్శించి విద్యార్థులతో రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి పాల్గొనడం అలాగే మరో మారు విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, రాబోయే రోజుల్లో నంద్యాల ఎస్పీగా బాధ్యతలు చేపట్టి తిరిగి బాల సదన్ చిన్నారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనాలని రవి ప్రకాష్ కోరారు. అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ హరీష్ బాబు, న్యాయవాది సుబ్బారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా అధికారి టిఎంసి వేణుగోపాల్,రోటరీ క్లబ్ సేవలు వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం అనంతరం డీఎస్పీని రోటరీ క్లబ్ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల సదన్ రోజా రమణి, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్. వై కవిత, సెక్రెటరీ బైసాని ఉమామహేశ్వరి, గాయత్రి దేవి గీత సుబ్బలక్ష్మి మాధవి స్వర్ణ,రోటరీ , సభ్యులు శబరీష్ సత్యం, అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి, బాలిరెడ్డి, నిచ్చెన మెట్ల రామయ్య,మా టీవీ ప్రసాద్, మరియు ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.





# సంత జూటూరులో పోలీసుల అవగాహన సదస్సు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 7 :** శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలు వివిధ కారణాలవల్ల ఎదుర్కొంటున్న సమస్యలు మోసాలపై బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలో పోలీస్ శాఖ ఆదివారం రాత్రి అవగాహన సదస్సును నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఏర్పడే ఇబ్బందులను గురించి, వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే ప్రమాదాల గురించి ఎస్సై జగన్మోహన్ ప్రజలకు వివరించారు. సైబర్ నేరాల కారణంగా ప్రజలు నష్టపోయే విధానాల గురించి రైతు సమస్యలను గురించి ప్రజలకు ఎస్ఐ వివరించారు.

## ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న బెదిరింపులు

పోలీస్ స్టేషన్ పరిధిలోని సంత జూటూరు గ్రామానికి చెందిన గురువు బండరోతు వెంకటశివుడు తనకున్న సర్వే నంబరు 257 నందు ఇంటికి తూర్పు దిక్కున ఓడకట్టుకునే విషయంలో అదే గ్రామానికి చెందిన కుంచపు సుబ్బరాయుడు ఎల్లయ్య ఎల్ల బాబు వడ్డే సుబ్బయ్య లకు వివాదం ఉందని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఫిర్యాదు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని ఇంటికి గోడ నిర్మాణం చేయుచుండగా ముద్దాయిలు ఫిర్యాదు అడ్డుకొని గోడ కట్టినామంటే నీ అంత చూస్తామని బెదిరించారని బండ రోతు వెంకట శివుడు ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు

# శ్రీశైలంలో పల్లకీ ఉత్సవం







**శ్రీశైలం. డిసెంబర్ 07 . (నంది పత్రిక ):** లోకకల్యాణంకోసం శ్రీశైలం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి.

# బనవాసి నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 07**

ఎమ్మిగనూరు మండల పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం అద్భుతంగా జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప డిస్టిక్ జడ్జి మొదటి బ్యాచ్ విద్యార్థి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు, ఆయనతోపాటు పూర్వ విద్యార్థులు 150 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, ఈ కార్యక్రమం మొదటిగా జ్యోతి ప్రజ్వలన అనంతరం విగ్రహావిష్కరణ చేశారు, ఏపీజే అబ్దుల్ కలాం ,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అలాగే విద్యాలయ మొదటి ప్రిన్సిపాల్ అయిన రెడ్డప్ప గారి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు,ప్రిన్సిపాల్ రెడ్డప్ప భార్య లలితమ్మ కూడా కార్యక్రమంలో పాల్గొని రెడ్డప్ప సేవలను కొనియాడారు,పూర్వ విద్యార్థులు తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని వారి అమూల్యమైన అనుభవాలను సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు.

జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి గారు మాట్లాడుతూ, విద్యాలయ అభివృద్ధిలో సహాపడుతున్నటువంటి పూర్వ విద్యార్థులకు కృతజ్ఞత తెలుపుతూ , పూర్వ విద్యార్థులకు జూనియర్ బాయ్స్ గర్ల్స్ కు సోలార్ వాటర్ హీటర్లు అందజేశారు అలాగే ఈ సహకారం మందు ముందు కూడా కొనసాగాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్-ప్రిన్సిపాల్, అబ్దుల్ రహమాన్, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు, జగన్నాథ్, శిరీష,బసవరాజ్ ,వెంకటేష్ ,శశికిరణ్, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఒంటిమిట్ట కోసం ఉధృతమవుతున్న ఉద్యమం






## రెండో రోజుకు జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి డిసెంబర్ 7:**

ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలి.. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి.. అంటూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో ఉద్యమం రోజు రోజుకు ఉధృత రూపం దాల్చుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షలో పాల్గొంటున్న వారితో కలిసి నిలబడి సంఘీభావం తెలుపుతున్నారు.రెండవ రోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కట్టా యానాదయ్య, చల్లా రోశయ్య, కట్ట చలపతి, నంద్యాల వెంకటేష్, అవసాని రమణయ్య, చినబాబు లు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో కూర్చుని మౌనంగా, క్రమశిక్షణతో నిరసన కొనసాగించారు. వీరిని చూసి స్థానిక ప్రజలు, యువత, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధైర్యం చెబుతూ వారికి మద్దతు పలికారు.

### సంఘీభావం తెలిపిన నాయకులు

ఈ దీక్షా శిబిరాన్ని అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, దున్నుతుల రఘురాం రెడ్డి, అలాగే సిద్ధవటం మండలం నుంచి పుత్త రామచంద్రయ్య, చంద్రలు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారిని అభినందించారు. వారు మాట్లాడుతూ, ఒంటిమిట్టకు కడప జిల్లాతో చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా పరమైన బలమైన అనుబంధం ఉందని, దాన్ని విస్మరించి తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజావ్యతిరేకమేనని స్పష్టం చేశారు. ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని వారు హెచ్చరించారు.

### నినాదాలతో దద్దరిల్లిన దీక్షా శిబిరం

దీక్షా ప్రాంతమంతా ౡవద్దురా%ొ% వద్దురా%ొ% రాయచోటి వద్దురా%ొ‘, %ౡఒంటిమిట్ట కడప జిల్లాకే కావాలి‘, ౡప్రజల మాటే తుది తీర్పు‘ వంటి నినాదాలతో మార్మోగింది. ఈ నినాదాలు విన్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఒంటిమిట్ట పట్ల ఉన్న అనుబంధం, ఆవేదన స్పష్టంగా కనిపించింది. ఈ ఉద్యమం ఇక వ్యక్తిగతమైంది కాదని, సామూహిక ప్రజా ఉద్యమంగా మారిందని పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది.

### డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం

జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు ఆగవని తెలిపారు. అవసరమైతే రాస్తారోకోలు, బంద్‌లు, మహాధర్నాలు వంటి తదుపరి దశ ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కడప జిల్లాలోనే కొనసాగాలని తమ లక్ష్యమని, ప్రజలే తమ బలమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాకానిపక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని స్పష్టమైన డిమాండ్ చేశారు.

# హాస్టల్ వార్డెన్ లకు జీతాలు విడుదల చేయాలి...

**సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్లు...**
**ఒకటి రెండు తేదీల్లో హాస్టల్ వార్డెన్ లకు జీతాలు విడుదల చేయాలి....**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

**కడప జిల్లా బ్యూరో డిసెంబర్ 7 పల్లె వెలుగు**



హాస్టల్ వార్డెన్ లకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ వార్డెన్లు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు, ప్రతి వార్డెన్ ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు ఈ ఎం ఐ లు పెట్టుకోవడం వల్ల జీతాలు పడకపోవడంతో వారు తీసుకున్న లోన్లు పరంగా చెక్ బౌన్స్ అవుతున్నాయని వారన్నారు, ఒకపక్క బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఐదు ఆరు నెలల నుండి బిల్లులు రాక అవస్థలు గురవుతూ అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని ఏదో జీతం వస్తే కొద్దిగా ఇబ్బందులు తగ్గుతాయని ఉద్దేశంతో ఎదురు చూస్తూ ఉంటే 8వ తేదీ గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఒకపక్క ఉపాధ్యాయులకు రెండు మూడు తేదీల్లో జీతాలు అందజేస్తూ వార్డెన్లకు జీతాలు బేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారన్నారు, తక్షణమే ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ వార్డెన్ లకు జీతాలు ప్రతి నెల ఒకటి రెండు తేదీల్లో విడుదల చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.....





# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

**– ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ**

**– ఇంటింటికీ తిరిగి మద్దతు కోరిన మాజీ ఎమ్మెల్యే కాటసాని**

**– చిన్నటేకూరులో రచ్చబండ – సంతకాల సేకరణ కార్యక్రమం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలని చూడటం దుర్మార్గమని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. పాణ్యం నియోజకవర్గం, కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన 'రచ్చబండ – కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలను సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండలో ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియంలో చదవాలనే సదుద్దేశంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 'నాడు–నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కానీ నేడు చంద్రబాబు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యాన్ని దూరం చేస్తోందని మండిపడ్డారు.

## రైతులకు కూటమి ప్రభుత్వం ద్రోహం..

గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేకుండానే రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలందాయని, పంట నష్టపోతే నేరుగా పరిహారం రైతుల ఖాతాల్లోకి జమ అయ్యేదని కాటసాని తెలిపారు. కానీ ప్రస్తుత తెలుగుదేశం పాలనలో యూరియా కోసం రైతులు రోడ్ల మీద క్యూలో నిలబడాల్సిన పరిస్థితి దాపురించిందని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రోడ్ల మీద పారబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ వాగ్దానాలు చేసి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే తెలుగుదేశం నాయకులు రైతుల ముందుకు వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు.
వైఎస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్పొరేటర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











# శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం. డిసెంబర్ 07 . (నంది పత్రిక ):
శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఉమామహేశ్వరకళాక్షేత్రం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఆదివారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, శివాష్టకం, నమశ్శివాయతే, శివపంచాక్షరి, గరుడ గమన తదితర గీతాలకు హర్షిణీ, చైత్ర, బిందు, సువర్చల, లిఖిల, రోహిణి, తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఐక్యమత్యంతో నవసమాజాన్ని నిర్మిద్దాం




**– పేదలకు, అనాథలకు సేవ చేయడమే క్రీస్తు సందేశం**

**– సి.ఎస్.ఐ నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు**

**– కోల్స్ కాలేజీలో కన్నుల పండువగా 'ఐక్య క్రిస్మస్' వేడుకలు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ, క్రైస్తవులంతా ఐక్యమత్యంతో నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని సి.ఎస్.ఐ నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నగరంలోని కోల్స్ మెమోరియల్ కళాశాల ఆవరణలో నగరంలోని అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో 'ఐక్య క్రిస్మస్' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సి.ఎస్.ఐ నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు, ఆర్.సి.ఎం కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేష్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024 ఏళ్ల క్రితం లోక రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినాన్ని గుర్తుచేశారు. క్రీస్తు జనన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, సమాజంలోని పేదలు, అనాథలను ఆదుకోవాలని, సేవాతత్పరతను అలవర్చుకోవాలని సూచించారు. ప్రేమ, దయ, సమాధానం కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని సందేశం ఇచ్చారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో భాగంగా చిన్నారులు, యువతీయువకులు ప్రదర్శించిన క్రిస్మస్ నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. షాలేమురాజు, సంగిపాగి అంతోని, సిస్టర్ వసంత, జె.సురేష్ లతో కూడిన కోయర్ బృందం ఆలపించిన క్రిస్మస్ గీతాలు భక్తిభావాన్ని పెంపొందించాయి. అనంతరం ప్రత్యేక క్యాండిల్ లైట్ సర్వీస్ (కొవ్వొత్తుల ప్రదర్శన) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఫాదర్ కె. ప్రతాపరెడ్డి, పాస్టర్లు ఆర్.ఆర్.డి సజీవరావు, బోనాల శశికుమార్, దేవసహాయం, హొసన్నా చర్చి పాస్టర్ ప్రెడీపాల్, ఎస్టీబీసీ కాలేజి ప్రిన్సిపాల్ సునీతారోజ్, ఆర్.దాసు, దంతి రాజు, అగస్టీన్ పాల్, విల్సన్ బాబు, సదానందం, జీవన్ రావు, షాలేమురాజు, వివిధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# రద్దులోనే విమానాలు

- ఆదివారం 650 సర్వీసులు రద్దు చేసిన ఇండిగో
- విమానాశ్రయాల్లోనే వేలాది మంది పడిగాపులు
- సంక్షోభాన్ని సరిదిద్దేందుకు కమిటీ ఏర్పాటు చేశాం
- ఆదివారం ఉదయానికల్లా 610 కోట్లు రిఫండ్ చేశాం
- పదో తేదీకల్లా అన్ని సర్వీసులు నడుపుతాం: ఇండిగో
- కేంద్ర విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభం: కాంగ్రెస్
- ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దు: రామ్మోహన్
- 5 వేల విమానాల రద్దు.. 8 లక్షల మందికి ఇబ్బంది




**న్యూఢిల్లీ/ముంబై, డిసెంబరు 7:** దేశంలో విమానయాన సంక్షోభం కొనసాగుతోంది. పెద్ద సంఖ్యలో ఇండిగో విమానాల రద్దు, విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికుల పడిగాపులు కొనసాగుతున్నాయి. ఆదివారం దేశవ్యాప్తంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉండటం గమనార్హం. అయితే పరిస్థితిని సరిదిద్దుతున్నామని, బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధరిస్తామని ఇండిగో ప్రకటించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్య విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభమని కాంగ్రెస్ ఆరోపించింది. విమాన చార్జీలపై నియంత్రణలు కొనసాగించాలని డిమాండ్ చేసింది. ఇండిగో సంక్షోభంతో లక్షలాది మంది ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందిపడటం, ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. డీజీసీఏ ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) ఇసిడ్రో పోర్కెరస్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. భారీగా విమానాల రద్దుపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా ఇండిగోపై చర్యలు చేపడతామని వెల్లడించింది. ఇక జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని రవాణా, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం.. విమానయాన సంక్షోభంపై దృష్టిపెట్టినట్టు తెలిసింది. ప్రైవేటు విమానయాన సంస్థలు, డీజీసీఏ ఉన్నతాధికారులను పిలిపించి వివరణ కోరనున్నట్టు సమాచారం.

## 10వ తేదీకల్లా అన్ని సర్వీసులు

ఇండిగో విమాన సర్వీసుల పరిస్థితి మెరుగుపడుతోంది. మొత్తం 2,300 సర్వీసులకుగాను ఆదివారం దేశవ్యాప్తంగా 1,650 సర్వీసులను నిర్వహించామని, 650 విమానాలు రద్దయ్యాయని ఇండిగో ప్రకటించింది. క్రమక్రమంగా అన్నింటినీ మెరుగుపరుస్తూ వస్తున్నామని, బుధవారానికల్లా పూర్తిస్థాయి సర్వీసులు నిర్వహిస్తామని తెలిపింది. మొత్తం 138 ప్రాంతాలకుగాను 135 ప్రాంతాలకు సర్వీసులను పునరుద్ధరించినట్టు వివరించింది. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందిపడకుండా వీలైనంత ముందుగానే సమాచారం ఇస్తున్నామని పేర్కొంది. విమాన సర్వీసుల పునరుద్ధరణ కోసం 'సంక్షోభ నిర్వహణ కమిటీ'ని ఏర్పాటు చేసినట్టు వెల్లడించింది. రద్దయిన విమానాలకు సంబంధించి ప్రయాణికుల సొమ్మును వేగంగా తిరిగిస్తున్నామని, ఆదివారం ఉదయానికల్లా రూ.610 కోట్ల రీఫండ్లు చెల్లించామని తెలిపింది. ప్రయాణికులకు సంబంధించిన 3 వేల బ్యాగులను వారికి అందజేశామని వెల్లడించింది. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా.. ఎయిరిండియా నుంచి కనెక్టింగ్ విమాన టికెట్లు, రిటర్న్ టికెట్లు ఉన్నవారు వాటిని రద్దు చేసుకుని తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలో దేశీయ ప్రయాణికులకు టికెట్ల రద్దు, ప్రయాణ తేదీ మార్పు కోసం చార్జీలను ఒకసారి మినహాయిస్తున్నట్టు ఎయిరిండియా ప్రకటించింది.

## సిబ్బందిని నిందించొద్దు: సోనుసూద్

ఇండిగో విమాన సర్వీసుల రద్దుతో తమ కుటుంబం కూడా ఇబ్బందిపడిందని బాలీవుడ్ నటుడు సోనుసూద్ చెప్పారు. అయితే, "కొందరు ప్రయాణికులు విమానాశ్రయాల్లో ఇండిగో సిబ్బందిపై అరవడం, తిట్టడం కనిపించింది. ఇది బాధాకరం. ఈ అంశంలో సిబ్బంది కూడా నిస్సహాయులే. అందువల్ల మనం బాధ్యతాయుతమైన పౌరులుగా వారితో మర్యాదగా వ్యవహరించాలి" అని ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## 5 రోజులు.. 5 వేల విమానాల రద్దు

ఈ నెల 2వ తేదీ నుంచి ఇండిగో విమాన సంక్షోభం మొదలైంది. 7వ తేదీనాటికి ఐదు రోజుల్లో మొత్తం 5 వేలకుపైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. సుమారు 8 లక్షల మంది ప్రయాణికులు తీవ్రంగా ప్రభావం పడింది. పౌర విమానయాన అమల్లోకి తెచ్చిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిట్ (ఎఫ్‌డీటీఎల్)' నిబంధనల ప్రభావాన్ని సరిగా అంచనా వేయడంలో ఇండిగో విఫలమైందని పైలట్ల సంఘాలు తెలిపాయి. సంక్షోభం మొదలయ్యాక చూసుకుంటే ఏకంగా 300 మంది పైలట్లతోపాటు వారికి అనుబంధంగా ఉండాల్సిన సిబ్బంది కొరత ఏర్పడిందని, దానితో వందలాది విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నాయి.

## రాజకీయం చేయొద్దు: రామ్మోహన్

కేంద్ర గుత్తాధిపత్య విధానాల కారణంగానే ఇండిగో సంక్షోభమన్న రాహుల్ వ్యాఖ్యలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ తప్పుబట్టారు. ఇండిగో సంక్షోభ పరిస్థితిని రాజకీయం చేయవద్దన్నారు. "విమానయాన రంగంలో పోటీని పెంచడానికి ప్రభుత్వం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇండిగో సమస్య ప్రజలకు సంబంధించిన అంశం. రాజకీయ అంశం కాదు. ఏదైనా ప్రతిపక్ష నేత పూర్తిగా వివరాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది" అని రామ్మోహన్‌నాయుడు సూచించారు.

## కేంద్ర గుత్తాధిపత్య విధానాల ఫలితమే: రాహుల్

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ గుత్తాధిపత్య విధానాల కారణంగానే విమానయాన సంక్షోభం నెలకొందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. "ప్రభుత్వ గుత్తాధిపత్య విధానాల కారణంగా సాధారణ ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఇండిగో సంక్షోభం ఆ గుత్తాధిపత్య మోడల్ ఫలితమే. భారత్‌లో ప్రతి రంగంలో ఆరోగ్యకరమైన, న్యాయమైన పోటీ ఉండాలి. అప్పుడు ప్రజలకు మేలు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ కుమ్మక్కు గుత్తాధిపత్య విధానాలతో కాదు.." అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సంక్షోభం కేవలం ఇండిగో సంస్థ తప్పిదం కాదని.. ఇది డీజీసీఏ, విమానయాన శాఖతోపాటు మొత్తం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని కాంగ్రెస్ నేత చిదంబరం విమర్శించారు.

# కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల...

**ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!**

**కడప నగర మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ**

**ఈ నెల 11న ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక**

**అవినీతి ఆరోపణలతో మాజీ మేయర్ సురేష్ బాబు తొలగింపు**

**ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో మాజీ మేయర్ పిటిషన్**




కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు.

ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం అనివార్యంగా మారింది.

ఇదిలా ఉండగా, తనను పదవి నుంచి తొలగించడాన్ని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈ నెల 9న విచారణ జరగనుంది. కోర్టు తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు: వేమిరెడ్డి

**తనపై మాజీ సీఎం జగన్ అనవసర దుష్ప్రచారం చేస్తున్నారని వేమిరెడ్డి ఆవేదన**

**ఓ వ్యక్తికి ఇచ్చిన రూ.50 వేల సాయాన్ని వక్రీకరిస్తున్నారని ఆరోపణ**

**జగన్ తన వ్యాఖ్యలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలని సవాల్**



సేవాభావంతో చేసిన పనికి నిందలు మోయాల్సి వస్తోందని భావోద్వేగం

వైసీపీ అధినేత జగన్ తనపై అనవసర దుష్ప్రచారం చేస్తున్నారంటూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సేవాభావంతో ఓ వ్యక్తికి అందించిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని జగన్ వక్రీకరించి మాట్లాడటం తనను ఎంతగానో బాధించిందని అన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు. తానేంటో ఆయన ఆత్మకే వదిలేస్తున్నా. వైవీ సుబ్బారెడ్డి వద్ద పనిచేసే అప్పన్న అనే వ్యక్తికి నేను సహాయం చేశాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఆయన మాట్లాడేది సత్యమో కాదో దేవుడి ఎదుట ప్రమాణం చేయాలి" అని సవాల్ విసిరారు. ప్రజల మధ్య తన గురించి తప్పుడు అభిప్రాయాలు సృష్టించేందుకే జగన్ ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు.తాను ప్రతి నెలా ఎంతో మందికి సహాయం చేస్తుంటానని, సాయం కోసం వచ్చిన వారిని ఎప్పుడూ కాదనలేదని వేమిరెడ్డి స్పష్టం చేశారు. "సేవ చేయడం కూడా ఒక్కోసారి తప్పయిపోతోంది. నిందలు మోయాల్సి వస్తోంది. మనం చేసే మంచేంటో ఆ దేవుడికే తెలుసు. జగన్ మాటలు బాధ కలిగించాయి కాబట్టే ఇప్పుడు ఈ విషయం చెబుతున్నా" అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.. మా కుటుంబానికి మీరు కొండంత బలం: మంత్రి లోకేశ్

ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసులను గుండెల్లో పెట్టుకుంటామన్న లోకేశ్
కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమన్న మంత్రి
చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య... రెడ్ బుక్ ప్రస్తావన
ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తామన్న లోకేశ్
స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందన్న మంత్రి
విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి
డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్






కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.



ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ, ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంత పెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు .

### ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేశ్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

### ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే..


### చంద్రబాబు దార్శనిక నాయకుడు

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

### వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేశ్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు, పవనన్న ఫొటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం.. సిద్ధం.. అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

## మాతమార్పిడులపై విచారణ జరపాలి: విజయసాయి



**అమరావతి, డిసెంబరు 7**

హిందూమతంపై కుట్రలను సహించేది లేదని, డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నించే వారికి తగిన గుణపాఠం చెబుదామని రాష్ట్ర ప్రజలకు మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఎక్స్‌లో చేసిన ట్వీట్‌లో.. గత రెండు దశాబ్దాలుగా హిందూమత మార్పిడులపై ప్రభుత్వం కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం హిందువులలో ఉన్న అన్ని సామాజికవర్గాలు ఒక్కటవ్వాలని సూచించారు. అదే దేశానికి ఆత్మరక్ష, శ్రీరామరక్షగా పేర్కొన్నారు.

## పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

### బీఎల్ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం




**అనంతగిరి (అల్లూరి జిల్లా), :** రాష్ట్ర ఎన్ని కల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్‌వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.

# రో కో అనుభవం జట్టుకు అవసరం : కోచ్ గంభీర్





న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీసలో వైట్‌వాష్ అయిన భారత క్రికెట్ జట్టు వన్డే సిరీసలో మాత్రం ఆధిపత్యం చూపింది. ఇందుకు విరాట్ కోహ్లీ సూపర్ ఫామ్ ప్రధాన కారణం. రెండు శతకాలు, ఓ అర్ధసెంచరీతో 302 రన్స్ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా నిలిచాడు. అటు సహచర ఆటగాడు రోహిత్ శర్మ సైతం సత్తా చూపాడు. దీనికి ముందు ఆస్ట్రేలియా పర్యటనలో హిట్‌మ్యాన్ ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా నిలవడం విశేషం. ఈ వెటరన్ల ప్రదర్శనపై ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ప్రశంసలు కురిపించాడు. 'రోహిత్, విరాట్ నైపుణ్యం కలిగిన ఆటగాళ్లే కాకుండా.. వన్డే ఫార్మాట్‌లో ప్రపంచ అగ్రశ్రేణి క్రికెటర్లు. వారి అనుభవం డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుంది. తాము ఎలా ఆడితే జట్టుకు ప్రయోజనమో వారికి తెలుసు. కొన్నేళ్లుగా భారత క్రికెట్ తరఫున అలాంటి ప్రదర్శననే కొనసాగిస్తున్నారు. ముమ్మందు కూడా ఇదే జోరును చూపాలని కోరుకుంటున్నా' అన్నాడు.. అయితే 2027 వన్డే వరల్డ్‌కప్‌లో రోహిత్-కోహ్లీలు ఆడతారా అన్న విషయాన్ని మాత్రం గంభీర్ దాటేశాడు. 'ఇంకా రెండేళ్లున్న వరల్డ్‌కప్ గురించి ఇప్పుడే మాట్లాడడం తొందరపాటే అవుతుంది. వర్తమానంలో ఉండడం ముఖ్యం. రుతురాజ్, జైస్వాల్ లాంటి యువ ఆటగాళ్లు తమకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు' అని గంభీర్ వివరించాడు. ఇదిలావుండగా ఇతరులకన్నా రోహిత్, విరాట్‌లను భిన్నంగా చూడాలని మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ సూచించాడు. యువ ప్లేయర్ల వలె ఈ జోడీకి ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదన్నాడు.

# సిమ్రన్‌ప్రీత్‌కు స్వర్ణం

## ప్రతాప్ సింగ్, అనీషకు రజతాలు




దోహా: ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్ ఫైనల్లో భారత షూటర్ సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రార్ స్వర్ణం సాధించగా.. అనీషతోపాటు ఈ ఈవెంట్ బరిలోకి దిగిన తొలిసారే ఐశ్వరీ ప్రతాప్ సింగ్ రజతాలతో మెరిశారు. ఆదివారం జరిగిన మహిళల 25 మీ. పిస్టల్ తుదిపోరులో సిమ్రన్‌ప్రీత్ 41 పాయింట్లతో టాప్‌లో నిలిచి పసిడి పతకాన్ని సొంతం చేసుకొంది. మరో భారత షూటర్ ఇషా సింగ్ 15 పాయింట్లతో ఏడో స్థానానికి పరిమితమైంది. పురుషుల 50 మీ. రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్లో ప్రతాప్ సింగ్ 413.3 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో షూటింగ్ క్రీడలోని వరల్డ్, కాంటినెంటల్ చాంపియన్‌షిప్సలో సింగ్ పతకాలు నెగ్గిన ఆటగాడిగా అరుదైన ఘనతను దక్కించుకొన్నాడు. అర్హత రౌండ్‌లో కూడా సింగ్ 595 పాయింట్లతో పతక రౌండ్‌కు క్వాలిఫై అయ్యాడు. పురుషుల 25 మీ. ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఫైనల్లో అనీష్ 16 పాయింట్లతో రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. కాగా, విజయ్‌వీర్ సిద్ధు త్రుటిలో కాంస్యం చేజార్చుకొని నాలుగో స్థానంలో నిలిచాడు.

# సురేఖ కంచు మోత



న్యూఢిల్లీ: చైనీస్ తైపీలో జరిగిన తైపీ ఆర్చరీ ఓపెన్‌లో వెన్నం జ్యోతి సురేఖ కంచు పతకం సాధించింది. ఇండోర్ కాంపౌండ్ ఆర్చరీ వ్యక్తిగత విభాగం కాంస్య పోరులో సురేఖ 149-143తో సొ చెవాన్‌పై గెలిచింది. అంతకుముందు సెమీస్‌లో జ్యోతి 144-145తో మ్లినారిచ్ (క్రొయేషియా) చేతిలో ఓడింది. ఇక, అండర్-21 కేటగిరిలో చికితరావు, జూనియర్ విభాగంలో గణేష్ పసిడి పతకాలు నెగ్గారు.





# గోలయ్యా.. జై బాలయ్యా..

కోలీవుడ్ అగ్రహీరో కార్తి కథానాయకుడిగా తమిళంలో రూపొందిన 'వా వాతియార్' సినిమా తెలుగులో 'అన్నగారు వస్తారు' పేరుతో ఈ నెల 12న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమా నుంచి ఓ పాటను మేకర్స్ విడుదల చేశారు. 'అలాపిక్కే ఉమ్మక్..' అంటూ సాగే ఈ పాటను రాకేందుమౌళి రాయగా, సంతోష్ నారాయణన్ స్వరపరచి, ఆలపించారు. ఇక ఈ పాట సాహిత్యం విషయానికొస్తే.. 'వలయ అహ్ కలయ.. గోలయ్యా.. జై బాలయ్యా.. కలలే వలరా.. గురువా నా మాటే వినరా..' అంటూ చిత్రమైన లిరిక్స్‌తో పాట సాగింది. కార్తి ఎనర్జిటిక్ స్టెప్స్ ఈ పాటకు హైలైట్. ఇప్పటికే విడుదలైన 'అన్నగారు వస్తారు' సాంగ్‌కి మంచి స్పందన వస్తున్నదని, ఈ పాట కూడా తప్పకుండా అందరికీ నచ్చుతుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కృతిశెట్టి కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యరాజ్, మధుర్ మిట్టల్, ఆనంద్‌రాజ్, రాజ్‌కిరణ్, శిల్పా మంజునాథ్ ఇతర పాత్రధారులు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కె.ఇ.జ్ఞానవేల్‌రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు.

# డూప్ లేకుండా పోరాటాలు?



ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఎన్టీఆర్ 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్)కి సంబంధించిన నైట్ షెడ్యూల్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ చేసే పోరాటల విషయంలో ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. బాలీవుడ్ మీడియాలో ఈ విషయంపై కథనాలు కూడా వెలువడ్డాయి. ఇక విషయంలోకెళ్తే.. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ డూప్ లేకుండా భయంకరమైన రిస్కీ ఫైట్స్ చేస్తున్నారట. నిజానికి ఇలాంటి పోరాటాలకు చెందిన సీన్స్ తీసేటప్పుడు బాడీ డబుల్స్‌ని వాడుతుంటారు. కానీ ఎన్టీఆర్ డూప్ లేకుండా, బాడీడబుల్స్‌తో పనిలేకుండా స్వయంగా తానే ఈ ఫైట్స్ చేస్తున్నట్టు సమాచారం. బాడీ డబుల్స్ రోజులు ముగిశాయని, అభిమానుల కోసం తానెంత రిస్కీ ఫైట్స్ అయినా చేస్తానని ఎన్టీఆర్ చిత్రబృందంతో చెప్పినట్టు సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ విషయం గురించి తన భార్యాపిల్లలకు మాత్రం తారక్ చెప్పలేదట.



# మరో విభిన్న పాత్రలో..

'లోక చాప్టర్ వన్ - చంద్ర' సినిమాతో 300కోట్ల విజయాన్ని అందుకున్నది మలయాళ మందారం కల్యాణి ప్రియదర్శన్. సౌత్‌లో ఈ స్థాయి విజయం ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు రావడం నిజంగా గొప్ప విషయమే. ఈ సినిమాకు ముందు అరాకొరా విజయాలతో ఉన్న కల్యాణి ప్రియదర్శన్.. 'లోకా' విజయంతో సూపర్ హీరోయిన్‌గా అవతరించింది. ఇందులో భాగంగానే ఆమెకు లభించిన మరో అద్భుత అవకాశం 'మార్షల్'. కార్తీ హీరోగా రూపొందుతున్న ఈ చిత్రంలో కథానాయికగా కల్యాణి ప్రియర్శన్ ఎంపికైంది. నిజానికి ఈ సినిమా ఎప్పుడో మొదలైంది. కానీ హీరోయిన్‌ని మాత్రం ఎంపిక చేయలేదు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com